<u>పత్రికా ప్రకటన</u>

తేది: 20.02.2018

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 103 మందికి కౌన్సిలింగ్

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు, అడిషనల్ కమీషనర్ శ్రీ రమణకుమార్ ఐపిఎస్ గారు, జాయింట్ కమీషనర్ శ్రీ క్రాంతీ రాణా ఐపిఎస్ గార్ల ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఆడిషనల్ డిసిపిలు శ్రీ రామ్ ప్రసాద్, శ్రీ నాగరాజు గార్ల పర్యవేక్షణలో కె.ఎస్ వ్యాస్ కాంప్లెక్స్ హాలులో ది.20.02.2018వ తేది వధ్యహాన్నం 2 గంటల నుండి 4 గంటల వరకు విజయవాడ నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 103 మంది డ్రైవర్లకు కౌన్సిలింగ్ యివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి శ్రీ ఎమ్.రమేష్ గారు, సీనియర్ అడ్వకేట్ శ్రీ ఎన్.శ్రీహరి, పోలీసు డిస్పేన్సర్ డా|| రవి రామ్ గారు, ప్రముఖ సంఘ సేవకులు, ట్రాఫిక్ వార్డెర్లు అయిన శ్రీమతి దారాకరుణశ్రీ, శ్రీ చాలకృష్ణ గారు, ఎ.యమ్.వి.ఐ శ్రీ జయచంద్ర గారు మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ వి.సుబ్బరాజు, శ్రీ పి.మురళీరామకృష్ణ, శ్రీ ఛవాన్‌లు హాజరై త్రాగి వాహనాలు నడుపుతూ పట్టు బడ్డ డ్రైవర్లు 103 మందికి చట్టాలు గురించి, రోడ్ ప్రమాదాలు గురించి, పోలీసు కేసులు, వాటి పర్యవసాలాలు గురించి వివరించి, హెచ్చరించారు. తాము ఇకనుండి మందు త్రాగడం మానేస్తామని, త్రాగి వాహనం నడపడం కూడా చేయము అని 103 మందితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా కేశవపట్నం నరేష్ కుమార్ అను వ్యక్తి తాను ఈ రోజు నుండి మందు ముట్టనని బావోద్వేగానికి లోనౌతూ చెప్పగా, కౌన్సిలింగ్‌కు హాజరైన అందరూ చప్పట్లు కొట్టి అతన్ని అభినందిచారు. ఈ సందర్భంగా శ్రీ రమేష్ ఏసిపి గారు మాట్లాడుతూ త్రాగి వాహనం నడిపితే 6 నెలలు జైలు శిక్ష, 2 వేలు జరిమానా విధిస్తారని, మళ్ళీ 3 సంవత్సరాలలోపు అదేనేరం చేస్తే అతనికి 2 సవంత్సరాలు జైలు శిక్ష, 3 వేలు జరిమానా విధిస్తారని హెచ్చరించారు డ్రైవర్లను నిర్లక్ష్యంవల్ల జరిగిన వీడియోలను చూపించడం జరిగింది.

ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఆర్.సి, ఇన్స్యూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని, హెల్‌మెట్ ధరించాలని, ట్రాఫిక్ రైడింగ్ చేయరాదని, ట్రాఫిక్ నియమాలు విధిగా పాటించాలని తెలిపారు.

-- xx --